# మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు - " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులును కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక-ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తివ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.

*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (01334)2460866, 2461955, 2460309*
*Phones: (01334) 2460866 E-mail : shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 11

# నేటి సమస్యలు - రేపటి సమాధానాలు

హిందీ మూలరచన :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట

**పండిత శ్రీరామశర్మఆచార్య**

అనువాదము :

**డి.వి.ఆర్. మూర్తి,** చీరాల.

ప్రకాశకులు

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,

హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


1. ప్రగతికి ముందు తిరోగమన నిరోధం 1

2. చదువే కాదు విద్య కూడా కావాలి 6

3. నిజాలను తెలుసుకోండి - దృశ్యాలలో చిక్కుకోకండి 11

4. ఈ భయానక స్థితితో పోరాడుతారు?
ఎలా పోరాడుతారు? 16

5. కఠిన సమస్యలకు సరళమైన సమాధానం 21

6. నవనిర్మాణ చైతన్యం అసమర్ధురాలు కాదు 26

7. దేవమానవుల అవతరణ 31

8. విద్యపేరుతో చదువు 36


## సంక్షిప్త సారం

వర్తమాన కాలంలో మానవ సముదాయం అసంఖ్యాక ఆపదలు, కష్టాలు, బాధలు ఎదుర్కొనవలసి వస్తుంది. మన పదభ్రష్టతే ఇందుకు కారణం. దీనినే మరోవిధంగా దురాచరణ, అనర్ధ ఆచరణ అని కూడా చెప్పుకోవచ్చు. ఏ కారణాల వలన ఈ కలహాలు లేదా సమస్యలు జన్మించాయో అన్న విషయాన్ని లోతుగా మంధనం చేయగలిగితే అత్యధిక సమస్యలు సునాయాసంగానే పరిష్కరించబడతాయి.

ప్రస్తుతం దట్టమైన మేఘాలలాగా అలముకున్న ప్రముఖ సమస్యలు – అధిక జనాభా, సగం జనాభా (మహిళా శక్తి) అనుత్పాదక రంగంలో బాధాకరంగా పడి ఉండడం, వృద్ధి చెందుతున్న దుబారా ప్రవృత్తి, వరకట్నం, ఆర్భాటంగా జరుగుతున్న వివాహాలలో ఎదురయ్యే ఆర్థిక సంక్షోభం, చదువు పేరు మీద అజ్ఞానం, నిరుద్యోగ సమస్య, మాదక ద్రవ్యాలతో శక్తి మరియు ధన నాశనం, పారిశ్రామిక కాలుష్య వృద్ధి, నగరీకరణ, అడవుల నరికివేత, ప్రకృతి వైపరీత్యాలు, మోస ప్రపంచం మరియు నిరంతరం వృద్ధి చెందుతున్న నాస్తికత, అశ్రద్ధ. సమస్యలన్నీ ఒకదానికొకటి రాణీ తుమ్మెద కనిపెట్టగలిగితేనే సమస్యలకు మూలకారణాన్ని పట్టకోగలం. ఆలోచనలను ఆవరించియున్న సంకటం మరియు వేదనాహీనతే ఈ సమస్యలకు మూలకారణం.

నవ నిర్మాణ చైతన్యం ఎల్లప్పుడూ ఇలాంటి పరిస్థితులలో క్రియారూపాన్ని ధరిస్తూనే ఉంటుంది. అవతారీ చైతన్య తుఫాన్ మహా

విప్లవ రూపంలో వస్తూ ఉంది. రాబోయే రోజులలో నవనిర్మాతలు, దేవ మానవుల ఒక కొత్త తరం మన నుండే వికసించబోతోంది. వారి ముందు ఇప్పటివరకు పడిన శ్రమ అంతా అతి చిన్నదిగా కనిపిస్తుంది.

సంధికాల సంక్రమణ వేళలో మేము ఈ సందేశాన్నే తీసుకొని వచ్చాము. విద్య-ప్రతిభల యుగ తుఫాను ప్రచండ వేగంతో దూసుకు వస్తోంది.


యుగశక్తి గాయత్రి

వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక

సం॥ చందా : రూ. 90/-లు 3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com




## 1. ప్రగతికి ముందు తిరోగమన నిరోధం

రహదారిపై వెళ్ళే ఎవరైనా పిచ్చివాడు పాదచారుల మీద రాళ్ళు విసురుతూ దాడిచేయవచ్చు. ఎన్నో తలలు పగులవచ్చు. ఇళ్ళకు హాని జరుగవచ్చు. ఇది సులభం. అయితే - విరిగిపోయిన వాటిని నూతన పద్ధతిలో పునఃప్రతిష్ఠించవలసి వచ్చినప్పుడే కష్టం ఏమిటో తెలుస్తుంది. గడచిన రోజులలో ప్రజల మనసులను రెండు రకాల ఉన్మాదాలు ఆవహించాయి. ఒకటి చేతికందిన వైజ్ఞానిక ఫలితాలు - రెండు ప్రత్యక్ష వాదం - తత్కాలమే అంతా అని భావించడం. ఆ నిషాలో, తొట్రుపాటుకు గురిచేసే ఆ నిస్పృహలో ఆ పిచ్చిలో ఉన్మత్తుడై తానేం చేస్తున్నాడో, దాని పరిణామం ఎలా ఉంటుంది అన్న విషయాన్ని ఆలోచించే స్థితిలో కూడా లేడు. దురాచారులు ఈ ఉన్మత్త స్థితిలో ఏదైనా చేసేస్తారు. చెడు కర్మల దుష్పరిణామం భయానక ప్రతిక్రియతో ముందుకు వచ్చినప్పుడు పశ్చాత్తాపపడతాడు.

ప్రస్తుత కాలంలో అలాంటిదే జరిగింది. మన జీవితం దేని మీద ఆధారపడి ఉందో దానినే వెదికి వెదికి సర్వనాశనం చేసే "ఉన్మాదం" ప్రజలను ఆవరించి ఉంది. ఫలితంగా రాబోయే రోజులలో జీవనమే ప్రశ్నార్థకంగామారే ఆపదలు ముందుకు వచ్చాయి. ఆవరించి యున్న కష్టాల మబ్బులను ఎలా తొలగించాలి? ప్రకృతిపట్ల వ్యవహరించే క్రూరత్వానికి తగిన ప్రతిఫలాన్ని అనుభవించి తీరవలసిందే. నిప్పులో చెయ్యిపెట్టాక కాలకుండా ఎలా ఉంటుంది? ఈ రోజులలో అనేక కష్టాలు, బాధలు ఎదుర్కొంటున్నాము. దారితప్పి

తిరగడమే దానికి కారణం. దీనినే అనర్ధ–ఆచరణ అని కూడా చెప్పవచ్చు. మార్చవలసిన బాధ్యత తప్పు చేసిన వారిపైనే ఉంటుంది. విరుద్ధంగా నడుచుకునే వారికి తమ విధి– విధానాలను మార్చుకోవడం మినహా మరో మార్గం లేదు.

రాబోయే శతాబ్దంలో ఉజ్వల భవిష్య సంరచనకు కొన్ని కొత్తవి కూడా ఖరీదు చేయవలసి వస్తుంది. దానితోపాటు ఆపదలకు మూలకారణాలు ఏమిటి? అవి తొలగించబడ్డాయా లేదా? అనేది కూడా ఆలోచించాలి. ఈ మాత్రం మథింపు చేసుకోగలిగితే అత్యధిక సమస్యలు సునాయాసంగానే పరిష్కరించబడతాయి.

ఉదాహరణకు సగం జనాభా ఎటువంటి పనీ పాటా లేకుండా కాలం వెళ్ళబుచ్చుతున్నారు. రోజులు గడవడానికి ఇంటి పనులు, వ్యాపార వ్యవహారాలలోనే జీవితం అంతా గడుస్తున్నది. ఇందుకోసం పురుషులలో అంత ఆర్థిక ఉత్పాదనా కనబడదు. బుద్ధి నైపుణ్యమూ ఉండదు. ఇంటి బయట వ్యాపించియున్న అనేక సమస్యలకు సమాధానం వెదుకుటలో వీరి సహకారం ఏమీ లేనట్లే. నిరక్షరాస్యత, పేదరికం, తిరోగమనం మొదలగువాటిని నివారించుటలో వీరి పాత్ర ఏమీ ఉండదు. ఉన్నత దేశాలలో మహిళలు తమ తమ దేశాల ప్రగతిలో సమభాగం పంచుకుంటూ కీర్తిని పొందుతున్నారు. ఈ కష్ట కాలాన్ని మూగవారిగా చూస్తూ ఉండలేము. స్త్రీలకు పరమేశ్వరుడు ప్రసాదించిన శక్తిని సమున్నతంగా, వ్యవస్థీకృతంగా తీర్చిదిద్దగలిగితే చూస్తూ చూస్తూనే మన నైపుణ్యం, ఉత్పాదన మరియు శ్రమ రెట్టింపవుతుంది. ఇతర మార్గాల ద్వారా ప్రగతిని రెట్టింపు చేయడం



సులభం కాదు.

ఈనాటి రెండవ పెద్ద సమస్య అనవసర సంతానాన్ని నిరోధించడం. ఇప్పటికి రెండు వేల సంవత్సరాల క్రితం ప్రపంచ జనాభా 30 కోట్లు ఉండేది. ఇప్పుడది 600 కోట్లు దాటింది. అంటే ఇరవై రెట్లు పెరిగింది. ఒక వ్యక్తి పని చేసుకునే భూమిలో మరికొద్ది రోజులలోనే 20 మంది సరిపెట్టుకోవలసిన పరిస్థితి ఎదురవుతుంది. ఈ పెరుగుదల ఆగడం లేదు. ఇది రెండు నాలుగుగా, నాలుగు ఎనిమిది, ఎనిమిది పదహారు, ఇలా పెరుగుతూ సమతుల్యత అస్తవ్యస్తంగా తయారయ్యే స్థితిని చేరుకోనున్నది. కాముకతా దుష్ప్రవృత్తిని నిరుత్సాహపరచి సంతాన వృద్ధిని నిరోధించగలిగితే మునిగిపోతున్నవారికి కొయ్యముక్క ఆసరాగా దొరికినట్లే. దీనికి సరియైన మార్గం దొరికితే అనేక కష్టాలు, ఆపదల నుండి విముక్తి లభిస్తుంది.

ప్రస్తుత కాలంలో దుబారా ఖర్చుమితిమీరిపోయింది. దుర్వ్యసనాలు, శృంగార అలంకరణలు, నగల అలంకరణలతో డాబుని, దర్పాన్ని ప్రదర్శించడానికి చేసే ఖరీదైన వివాహాలతో ఎంత డబ్బు, సమయం వృథా అవుతుందో అందరికీ తెలిసిందే. శృంగార అలంకరణల వల్ల కేవలం డబ్బు వృథా కావడమే కాదు. కాముకతను కూడా ఉత్తేజపరుస్తాయి. వ్యభిచారానికి మార్గాలు తెరుచుకుంటాయి. ఆడంబరాలు, వరకట్నాలు, నగలు మొదలైనవాటితో నిండిన ఖరీదైన వివాహాలు సమాజ ఆర్థిక స్థితిని ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. ఈ దురాచారాలను అంతమొందించడానికి పెద్ద పటాలం కావాలా? నెత్తినెక్కి కూర్చున్న మహమ్మారిని దింపి విసిరిపారవేయడానికి

ఎవరికైనా ఎందుకు కష్టముంటుంది? సదాజీవనం ఉన్నత ఆలోచనలు సూత్రాన్ని పాటించడం కష్టం అసాధ్యమని ఎవరికైనా ఎందుకు అనిపించాలి? జరుగుతున్న ఈ తప్పులను సరిదిద్దుకోగలిగితే దుః ఖదాయకమైన దారిద్ర్యం నుండి సగం ముక్తి లభించినట్లే.

సంపద కూడబెట్టాలనే తీవ్రమైన దుందుడుకు అహంకారం గనుక వశంలో ఉంటే కుబేరులు కావాలనే తృష్ణ అందరినీ ఏ విధంగా ఆవరించి ఉండగలదు? సగటు నాగరికుడుగా జీవించడంలో ఎవరికైనా గొప్పదనం అడ్డువస్తుందా? ఎక్కువ నీతిమంతులు, ప్రసన్నులు మరియు అధిక సంయమన శీలురు, ఉదారులుగా పిలువబడే అదృష్టాన్ని పొందుతారు. గొప్పవారనే ముసుగు కప్పుకోవడానికి వెచ్చించే సమయం, డబ్బు సాధారణ జీవనం ద్వారా పొదుపు చేసుకోవచ్చు. ఆ పొదుపుతో ఏదోవిధంగా కాలం వెళ్ళబుచ్చుతున్న వెనుకబడిన వారిని అలాంటి స్థితిలోనే పడి ఉండే దుస్థితి నుండి బయటకు లాగవచ్చు.

సైన్యంలోని సైనికులందరికీ ఒకేరకమైన సౌకర్యాలు లభిస్తాయి. దీనివలన ఎవరి గౌరవమూ తగ్గదూ-పెరగదు. సమానత్వం, అణుకువకు, వినయానికి ఒక లక్షణం. సాధువులంతా ఒకేరకంగా జీవిస్తారు. వారిలో ఎవరైనా అసాధారణ శింగారానికి అలవాటుపడితే వారి ప్రతిష్ఠ దిగజారిపోతుంది. ఒకానొక సమయంలో ఠీవి, గౌరవం, అలంకరణలతో ముడిపడి ఉండేది. కాని ఇపుడు రాజులు, సామంతులుగా ప్రవర్తించేవారికి నాటకాలాడే నటులనే నిందలే మిగిలిపోతాయి. సామ్యవాద-సామ్రాజ్యవాద ఆలోచనాధారల



కారణంగా రాబోయే రోజులలో ప్రజలు అసాధారణ ధనవంతుల మీద అనేక కళంకాలను ఆపాదిస్తారు. వారి సంపాదన నిబంధనల పరిధిలోనే ఉన్నా కూడా వారిని దొంగలు, అవినీతిపరులు అని పిలవడానికి కూడా వెనుకాడరు. అలాంటి వారిమీద కాఠిన్యం, స్వార్థం అనే ఆరోపణలయితే తప్పవు. ఈ విధమైన డబ్బు వృథాను ఖచ్చితంగా ఆపవచ్చు. దానితోనే అసంఖ్యాకుల ఉన్నతికి అవకాశం లభిస్తుంది.

ఈ రకమైన ఆడంబరాలు, దర్పాల ప్రదర్శనను గనుక ఆపగలిగితే గుంతలు, దిబ్బలతో ఎగుడుదిగుడులుగా ఉన్న భూమి సమతలంగా కనబడడం ప్రారంభమవుతుంది. దానిలో విశిష్ట ఉద్యానవనం లేదా భవనం నిలబడుతుంది. సంపద వినియోగం అహంకార ప్రయోజనాలకు కాక ఇతరత్రా జరిగితేనే ఎంతో కొంత మంచి జరుగుతుంది.

ఆర్థిక వ్యవస్థలో కుటుంబ వారసత్వంలోని ఔచిత్యం ఏమిటంటే దానివలన అసమర్థులకే జీవన నిర్వహణ ఏర్పాటు జరగాలి. వ్యాపార పెట్టుబడి రూపంలో కూడా దానికి గుర్తింపు లభించవచ్చు. కాని సంపాదించే వారసుల తలమీద పూర్వీకుల సంపాదనను పెట్టటంలో ఔచిత్యం ఏమైనా ఉంటుందా? చట్టం ఎవరు తయారుచేశారు? ఎవరికోసం తయారుచేశారు. అనేది చాలా వివాదాస్పద విషయం. కాని సంపాదించినది ఎవరైనా దానిని ఎక్కడ అవసరమో అక్కడ వినియోగించడం న్యాయం. ఇలాంటి మార్పులేవైనా కొన్ని చేయగలిగితే ప్రపంచాన్ని ఆవరించియున్న కష్టాలలో అధిక భాగానికి సునాయాసంగా సమాధానం దొరుకుతుంది.

## 2. చదువే కాదు విద్య కూడా కావాలి

సమస్యలలో వెంటనే సమాధానాన్ని ఆశించేవి కొన్ని ఉంటాయి. చదువుకు కావలసిన కొద్దిపాటి అవసరాలే పాఠశాలలు- కళాశాలల ద్వారా తీరగలవు. ఒక్కమాటలో చెప్పాలంటే చదవడం- వ్రాయడం, జమా ఖర్చులలాంటి పనులే నడుపవచ్చు. సాధారణ వ్యావహారిక జీవితానికి పనికిరాని విషయాలెన్నో మస్తిష్కంలో అత్యధికంగా నిండిపోవచ్చు. చరిత్ర, భూగోళం, రేఖా గణితం లాంటి అనేక విషయాలు నిజ జీవితంలో అప్పుడప్పుడు ఉపయోగపడవచ్చు గాక, కాని వ్యావహారికంగా పాఠశాలలో ఉత్తీర్ణమైనట్లు ప్రమాణ పత్రం పొందడంతోనే విద్యావంతుడు అనే అవకాశం లభిస్తుంది. దానిలో ఉపయోగపడేవి తక్కువ, ఉపయోగపడనివి ఎక్కువగా ఉన్నా సరే అదే వాడుకలో ఉన్నది. ఉద్యోగం దొరకకపోతే విద్యావంతులని పిలువబడేవారు తమకు తామే కాక ఇతరులకు కూడా సమస్యగా తయారవుతారు శారీరక శ్రమతో కూడిన పనిచేయడం వారికి అగౌరవంగా తోస్తుంది. కష్టపడే అలవాటు కూడా తప్పిపోతుంది. ఇలాంటి దశలో పనీపాటాలేని విద్యావంతులు తమకు తామే కాక ఇతరులకు కూడా పెద్ద సమస్యగా తయారవుతారు. వీరితో పోలిస్తే నిరక్షరాస్యులే నయమనిపిస్తారు.

చదువు యొక్క గుణాలను, గౌరవాన్ని ఎంత చెప్పినా తక్కువే. విద్య జ్ఞాన నేత్రంతో పోల్చబడింది. అదిలేకపోతే మనిషి గుడ్డివాడితో సమానం. విద్య ప్రాథమిక ధనంగా గుర్తించబడింది. దాని వలన



అమృతం లభిస్తుందని చెప్పబడుతూ ఉంది. అయితే దాని ద్వారా మనిషి గుణ- కర్మ- స్వభావాలు, వ్యక్తిత్వం వికసించి, ప్రతిభ సమున్నతంగా, సంస్కారవంతంగా తయారైనపుడే పై ప్రయోజనాలన్నీ సిద్ధిస్తాయి. లేకపోతే భ్రష్ఠ చింతన, దుష్ట ఆచరణలతో మనిషి ఇంకా ప్రమాదకరంగా తయారవుతాడు. అతనిని బ్రహ్మరాక్షసుడు అని పిలవడం జరుగుతుంది.

చదువు పేరుమీద ఇలాంటి తలా తోకాలేని ఆచరణే జరుగుతున్నదా లేదా వ్యక్తిత్వాన్ని సానబట్టి, వ్యావహారిక నాగరికతా మూసలో పోసి, ప్రతిభను చురుకుగా తయారుచేసే లక్ష్యం ఎంతమేరకు నెరవేరుతున్నది అనే విషయాన్ని నూతన పద్ధతిలో ఆలోచించాలి. ఈ ఆధారం మీదే వ్యక్తి, సమాజం మరియు దేశాన్ని సమున్నతంగా తీర్చిదిద్దే అవకాశం లభిస్తుంది. మానవీయ గౌరవానికి అనుగుణంగా శక్తులు వినియోగించబడకపోతే బహుముఖ ప్రజ్ఞ పేరు మీద దుందుడుకు అహంభావంతో కూడిన దుర్గుణాల ప్రభావానికి లోనై నిరక్షరాస్యులకంటే ఘోరమైన జీవితాన్ని జీవించవలసి వస్తుంది. అలాంటి చెడు స్వభావం ప్రతి ఒక్కరికీ హానికారకమే. చదువు యొక్క ఈ నిర్మాణాత్మక ధ్వంసాత్మక శక్తులను చక్కగా అవగతం చేసుకోవాలి.

సమాజాన్ని తన ఇష్టానికి అనుగుణంగా మార్చుకోగలిగే మహనీయులు సమాజ శిక్షణ పట్ల పూర్తిగా తమ దృష్టిని కేంద్రీకరించారు. జర్మనీ, రష్యా, చైనా, ఇజ్రాయెల్, యుగోస్లావియా లాంటి దేశాలు చదువును తమకనుకూలమైన మూసలోకి మార్చిన

తరువాతే విజయాన్ని సాధించారు. ఫలితంగా తమ దేశ ప్రజల చింతన, చరిత్ర, స్వభావం, ఆచరణను నూతన పద్ధతిలో జీవన విధానాన్ని ఆవిష్కరింపజేసుకునే విధంగా తయారుచేయగలిగారు.

మనదేశంలో ఈ విధమైన చదువు కొరతగా ఉందని సర్వత్రా వినిపిస్తోంది. కాని నీతి-నిర్ధారణ, వ్యవస్థ-నిర్వహణ తమ చేతులలో ఉంచుకున్న వారికి ప్రస్తుత పరిస్థితులలో పెనుమార్పులు తీసుకురావడం సాహసకృత్యంగా కనిపిస్తోంది. ఇలాంటి దశలో మనకు మిగిలిన ప్రత్యామ్నాయం ఒక్కటే. దేశంలోని మహాపురుషులు, గౌరవనీయులు, ఆలోచనాపరులు ఈ కొరతను తీర్చే బాధ్యతను తమ భుజస్కంధాలపై తీసుకోవాలి. తెలివితేటలుగల వారి సహకారంతో ఈ దిశగా అడుగు ముందుకు వేయాలి. పరమార్థం కూడా జీవితంలో ఒక అతి ముఖ్యమైన అంశం. దానిని ఇంకా అధికంగా ఆవిష్కరింపజేయవచ్చు. వ్యక్తులలో ఉన్నతమైన ప్రగతిశీలతను వికసింపజేయడం కోసం కేంద్రీకృతం చేయవచ్చు.

జీవనానికి కావలసిన సాధనాలను సంపాదించడం, వాటిని సరియైన రీతిలో వినియోగించగలగడం, తమ ప్రయోజనాలను సాధించడం, ప్రాచీన కాలంలో దీనినే చదువు (శిక్ష) అని పిలిచేవారు. దీనితోపాటు అది ప్రకృతి సంపద మరియు చేతనా రంగంలో ప్రాణులు మరియు మానవుల రీతి-నీతులలో కాయాకల్పం లాంటి పరివర్తనను తీసుకువచ్చేది. దీనిని జాగరూకత, ఆలోచనాశీలత, వివేకం అని కూడా చెప్పవచ్చు.



త్రాగుబోతులు, వ్యసనపరులు అర్ధమూర్ఛిల్లిన వారితో సమానం. వారి కాళ్ళూ, చేతులు, చెవులు, కళ్ళు మొదలైన అవయవాలు పనిచేస్తున్నట్లు కనిపించినా వివేకం-బుద్ధి పనిచేయదు. సభ్యత సంస్కారాల పట్ల వారిలో జాగురూకత కనబడదు. అవికసిత జీవనం సాగించేవారి పరిస్థితి కూడా దాదాపు ఇలాగే ఉంటుంది. మానవీయ గౌరవానికి అనుగుణమైన చింతన ఏ విధంగా ఉండాలి. తమ చరిత్ర స్థాయిని ఎలా ఉంచుకోవాలి, వ్యవహారంలో సముచిత వినయాన్ని ఎలా ప్రదర్శించాలి. ఇవన్నీ వారు మరచిపోతారు. మత్తులో జోగుతున్న వారిలాగా నిత్యజీవితంలో వీరు అడుగడుగునా తప్పులు చేస్తూనే ఉంటారు.

తనని తాను మరిచిపోయిన వారిని నరపశువులు, అడవి మనుషులు అనే పిలువవలసి వస్తుంది. మానవత్వం అనేది సభ్యత, సంస్కారాలతోనే ప్రారంభమవుతుంది. ఇదే తమ స్థాయిలో గుణ, కర్మ, స్వభావాల పట్ల చూపే జాగరూకత. ఇది లేకపోతే మనిషి నీచ స్థితిలోనే పడి ఉంటాడు. ప్రగతి ద్వారాలు వారికి ఎప్పుడూ మూయబడే ఉంటాయి. వ్యవస్థీకత జీవనాన్ని సాగించేవారితో పోలిస్తే వీరి గతి విధులు హాస్యాస్పదంగా, హేయంగా ఉండి తిరస్కారానికి గురవుతూ ఉంటాయి.

ప్రస్తుతకాలంలో భౌతికవాదమే సర్వత్రా వ్యాపించియున్నది. మనిషి తనను తాను మనసుతో కూడిన ఇంద్రియాల సముచ్ఛయమైన శరీరమే అనుకుంటాడు. అందువలననే అతని కోరికలు, అభిలాష, ఆకాంక్షలు

లేదా చేష్టలన్నీ ఆ శరీర పరిధికే పరిమితమై ఉంటాయి. చదవడం, వ్రాయడం, ఆలోచించడం ఇవన్నీ ఆ చిన్న పరిధికే లోబడి ఉంటాయి. ఆత్మ కూడా ఒకటి ఉన్నదని, దానిగురించి ఆలోచన, కర్తవ్యం ఏదీ తలపునకు రాదు. నిజానికి ఇది విద్యారంగంలోకి వస్తుంది. సభ్యత శరీరాన్ని, సంస్కారం మనసును ప్రభావితం చేస్తాయి, సంస్కరిస్తాయి. ఇది నిర్లక్ష్యం చేయబడింది. దాని గొప్పదనాన్ని అవసరాన్ని తెలుసుకోలేనపుడు ఇంక అంతకన్నా ఏం చేయగలరు?

చదువును లోకజ్ఞానం, ఉపార్జన ప్రక్రియ లేదా సౌకర్యాల సంగ్రహణకు ఉపయోగపడేదిగా భావించవచ్చు. కేవలం దీనితోనే జీవితం ఉన్నత స్థాయికి చేరజాలదు. మంచితనం-వినయాల విద్య లేకపోవడంతో మనిషి భావనాత్మక స్థాయి పశు సమానంగానే పడి ఉంటుంది.

విద్యకు ఒక సర్వాంగ రూపురేఖను ఇవ్వాలి. దానిని ప్రజల మనసులలో ప్రవేశపెట్టడానికి ఒక విస్తృతమైన భారీ ప్రణాళికను రూపొందించాలి. అది పాఠశాల చదువు యొక్క కొరత తీర్చగలగాలి. ఇందుకోసం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో చదువు పేరు మీద శరీరాల సాధనాలు ఏకత్రితము చేయుటకు ఏవిధంగా నిమగ్నమై ఉన్నాయో దానితో సమానమైన వ్యవస్థను విద్య కొరకు ఏర్పాటు చేయడం ఆలోచనాపరులు మనస్ఫూర్తిగా తమ సమయాన్ని, శ్రమను, ధనాన్ని వెచ్చించాలి. ఈ ప్రణాళికలను ఉత్సాహంతో, పెద్ద ఏర్పాటులతో సమన్వయంతో విస్తృత స్థాయిలో నిర్వహించడమే నేటి అవసరం.



## 3. నిజాలను తెలుసుకోండి - దృశ్యాలలో చిక్కుకోకండి

భగవంతుడు తన తరువాత రెండవ స్థాయి చైతన్య ప్రాణిగా మనిషిని సృష్టించాడు. మనిషి యొక్క జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు ఎంత సమర్థవంతమైనవంటే అతనిని సృష్టిలోని సర్వసమర్థ ప్రాణిగా చెప్పడం సముచితం. ఇది అతని కాయ కళేబర ప్రత్యేకత. చైతన్యంతో కూడిన అదృశ్య జగత్తును గనుక పరిశీలిస్తే కేవలం భౌతిక జగత్తు మీదే కాక అదృశ్య జగత్తుగా భావించబడే సూక్ష్మ జగత్తు మీద కూడా దాని అసాధారణ అధికారం ఉన్నది. దృశ్య, అదృశ్య రెండు లోకాల మీద అధికారం ఉండడం వల్ల మానవీయ సత్తా సుర-దుర్లభం అని చెప్పబడుతుంది. ఎవరో చెప్పినట్లు **మానవుడు దారి తప్పిన దేవత**, అన్న మాటలో ఎంతో నిజం ఉంది. అతని అంతరాళాల్లో దైవీశక్తులు తాత్వికంగా నివాసమున్నాయి. కాని దృశ్య జగత్తు మాయలో పడి తనని తాను మరచిపోవడం వలన దెబ్బలు తింటూ ఎక్కడెక్కడో దారితప్పి తిరుగుతున్నాడు.

తన నిజరూపాన్ని మరచిపోయి కేవలం కళేబరమే తాను అనుకున్నపుడే గందరగోళం ప్రారంభమవుతుంది. వాహనాన్ని యజమానిగా భావిస్తాడు. మలమూత్రాల తోలుతిత్తిలో తానున్నానని అనుకుంటాడు. అద్దంలో తన ప్రతిరూపము ఉంటుంది, కానీ వ్యక్తిత్వం ఉండదు. శరీరం ఉన్నది. కానీ అంతా అదే కాదు. దాని కోరికలు, అవసరాలను కూడా తీర్చాలి. కాని దానికోసం అన్నింటిని బలి ఇవ్వడం

తప్పు. గుర్రము–రౌతు– మధ్య సంబంధాన్ని తెలుసుకోవడం మంచిది. తోడేళ్ళ మందలో పెరిగిన సింహం తనను తాను తోడేలుగా భావించుకుంది. ఈ కథ చాలామంది వినే ఉంటారు. ఈ హాస్యాస్పద కథనం తమకే అన్వయిస్తుందని ఏ కొద్ది మంది మాత్రమే తెలుసుకోగలుగుతారు.

పరిమాణము దృష్ట్యా చూస్తే పరమాణువు చాలా చిన్నది. ప్రకృతిలో కంటికి కనిపించని అత్యంత కనిష్ఠ వస్తువు. అయినా కూడా నిజం ఏమిటంటే దానిలో ఒక పూర్తి గ్రహంతో సమానమైన శక్తి నిండి ఉంది. మనిషి అసంఖ్యాక పరమాణువులు, జీవాణువులు, రసాయనాలు మరియు విద్యుత్ ప్రకంపనల భాండాగారం. సుమారు అయిదున్నర అడుగుల ఎత్తు 60 కిలోగ్రాముల సగటు బరువు ఉండే ఈ కాయకళేబరంలో ఈ బ్రహ్మాండం మొత్తంలో ఉన్న నక్షత్రాలు, గ్రహాలు - ఉపగ్రహాలు ఎన్ని ఉన్నాయో అన్ని ఉన్నాయి. వీటన్నింటి శక్తి అంచనాలకు అందని విధంగా ఉంటుంది. ఒక సగటు మనిషి బ్రహ్మాండమంత ఉంటాడు ప్రకృతి సంపదలతో నిండి ఉంటాడు.

బ్రహ్మాండాన్ని “మహతో మహీయాన్” అన్నారు. కాని పిండాన్ని “ అణోరణీయాన్” అన్నారు. ఆకారంలోని హెచ్చుతగ్గులను ఆలోచించకుండా ఉంటే మానవీయ శక్తికూడా పరమాత్మ శక్తితో తులతూగుతుంది. భగవంతుడు ఎత్తిన ప్రముఖ అవతారాలన్నీ మనిషి రూపంలోనే ఉన్నాయి. స్వర్గంలో దేవతలు తమ ప్రాంతంలో ఉండి ఉండవచ్చు. కాని భూమి మీద దేవతలకు ఎప్పుడూ కొరత లేదు.



మహా మానవుల రూపంలో వారి అస్తిత్వం ఆయా సమయాలలో కనబడుతూ వచ్చింది. మనిషే దేవుని రూపంలో నిర్మాణాత్మక, రాక్షసుల రూపంలో ధ్వంసాత్మక కృత్యాలను చూపిస్తూ వచ్చాడు. అతని ఔదార్య మరియు భయంకర రూపాన్ని తలచుకు బుగ్గలు నొక్కుకోవలసి వస్తుంది. తన నిజస్వరూపాన్ని మరచుట వలన అతడు క్షుద్రత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కనబడతాడు. నేను ఎవరు? ఏమిటి? ఏమి చేయగలను? అనే ఆత్మ ప్రబోధాన్ని పొందితే అతడు క్షుద్ర దశ నుండి మహర్దశకు, నరుడి నుండి నారాయణుడిగా, పురుషుడు నుండి పురుషోత్తముడిగా తయారుకావడాన్ని ఎవరూ నిరోధించలేరు.

కళ్ళకు ఏ రంగు కళ్ళ జోడు పెట్టుకుంటే ప్రపంచం అంతా ఆ రంగులోనే కనిపిస్తుంది. ప్రపంచంలోని దృశ్యాలు ఎలా ఉన్నా మన కంటి పాప పనిచేయడం ఆగిపోతే అంతటా అంధకారమే కనబడుతుంది. చెవులు చెవిటివైతే ఏ శబ్దాల అస్తిత్వమూ ఉండదు. మన దృష్టికోణానికి అనుగుణంగానే వాతావరణమంతా కనబడుతుంది. ప్రతి వ్యక్తికి అతని సంసారం వేరుగా రచించబడింది. అతడు దానిలోనే సంచరిస్తూ ఉంటాడు. స్వర్గం, నరకం అనేవి కేవలం అనుభూతులు మాత్రమే. వాటిని ప్రతివ్యక్తి ఇష్టానుసారంగా తన కోసం నిర్మించుకుంటూ, మార్చుకుంటూ ఉంటాడు.

ఈ సంసారం జడపదార్థాలతో తయారైంది. అందులో మంచి, చెడు లాంటివి ఎక్కడా ఏమీలేవు. అంతా జడపదార్థ స్వరూపమే. వాటి ద్వారా సుఖదుఃఖాల అనుభూతులు మనిషి తనకు తాను

కల్పించుకున్నవే. పాప- పుణ్యాలను పదార్థాలు ఎలా చేస్తాయి? వాటి సద్వినియోగం, దుర్వినియోగమే పాప పుణ్యాల అనుభూతులను కల్పిస్తాయి. ఇంజను ఎంత శక్తివంతమైనదైనా, ఎంత విలువైనదైనా దానిని నడిపే శక్తి సజీవుడైన మనిషి చేతిలోనే ఉంటుంది. రైలు బండి తన శక్తితో ఎక్కడికీ వెళ్ళి చేరలేదు. మహాఅయితే ఏదో ప్రమాదానికి కారణం కాగలదు. ప్రపంచంలోని వాతావరణం అంతా జడపదార్థాలతో తయారైన కారణంగా తమ స్వశక్తితో మంచి- చెడూ ఏదీ చేయజాలదు. **చైతన్య శక్తికి ప్రత్యక్ష ప్రాతినిధ్యాన్ని వహించే మనిషే పరిస్థితులన్నింటికీ బాధ్యుడు.**

వాస్తవాలను అర్థం చేసుకుంటూ మనం ఎలాంటి మంచి- చెడు భవిష్యత్తును నిర్మించుకోవాలనుకుంటే, దానికి అనుగుణంగా ప్రజల మనసులను నిర్మించాలి. సత్యయుగం-కలియుగం ఈ రెండింటిలో ప్రజల శరీర నిర్వాహణ క్రమంలో పెద్ద తేడాలు ఉండవు కాని ఆకాల పరిస్థితులలో భూమికి ఆకాశానికి ఉన్నంత తేడాల సృష్టికర్త మానవుడే. మనిషి తన భాగ్యానికి తానే నిర్మాత. అంతే గాక వారి సామూహిక చింతన, క్రియాకలాపాలు మరియు ప్రవాహానికి అనుగుణంగానే ఏది కావాలనుకున్నారో, ఏది ఆలోచిస్తారో అదే చేసి నిలబెడతారు. మనం ఎండిపోయిన పైపై ఆకులను తడిపితే సరిపోదు. వేళ్ళ వరకు నీరు- ఎరువు చేరేవేసే ప్రయత్నం చేయాలి.

ఉజ్వల భవిష్య నిర్మాణానికి ఏం చెయ్యాలి? అని అడుగుతుంటారు. ఈ ప్రశ్నకు సరియైన జవాబు కావాలనుకుంటే అది ఒక్కటే అవుతుంది-



"దృష్టికోణ పరివర్తన".

మనసుకు అర్థమయ్యేలా చెప్పడం కోసం ఇలా కూడా ఆలోచించవచ్చు. ఏ విధంగా ప్రయత్నించాలి? పదార్థాల సరంజామాను సమకూర్చుకునే ప్రయత్నాలు-పరివర్తన ఎలా ఉండాలి? ఈ ప్రశ్నలకు జవాబు దొరకవచ్చు. తదనుగుణంగా కార్య ప్రణాళిక కూడా రూపొందవచ్చు. ప్రణాళికలు తయారుచేసేవారు చిక్కుముడులను విప్పడంలోనే లగ్నమై ఉంటారు కూడా. కానీ ఇది చదరంగంలో పావులను అటూ- ఇటూ కదిపే మనోరంజనం లాగా ఉంటుంది. వాస్తవానికి ఈ మొత్తంలో పందెం గెలవడం - ఓడడం అనేది ఆటగాళ్ళ మానసిక స్థితి మీద ఆధారపడి ఉంటుంది. పావులు ఊరికినే ఆ కీర్తిని లేదా అపకీర్తిని పొందుతూ ఉంటాయి.

మందబుద్ధి దృశ్యాలు, పదార్థాలు, ఘటనలే అంతా అని నమ్ముతుంది. చింతన, దృష్టికోణం, ఉత్సాహం మరియు సాహసాల లాంటి అదృశ్య ప్రవృత్తుల సందర్భంలో ఎవరికైనా సరే తెర వెనుక పనిచేసే గారడీ వాడి చేతివేళ్ళే ప్రహసనం మొత్తానికీ కారణం అనే విషయాన్ని అంచనా వేయడం చాలా కష్టం. గారడీ మనస్తత్వమే వినోదాలకు సూత్రదారి. సమస్యలకు సమాధానం అతని చేతులలోనే ఉంటుంది. కీలుబొమ్మల గురించి తలబద్దలు కొట్టుకోవడంలో అర్థం ఏమీ లేదు. అయినా కూడా పిల్లలను "కీ" ఇచ్చే బొమ్మల ఆటలే బాగా ప్రభావితం చేస్తాయి. దాని లోపలి యంత్రమే ఈ చిత్ర విచిత్ర విన్యాసాలకు కారణమనే విషయం వారికెక్కడ తెలుస్తుంది?

## 4. ఈ భయానక స్థితితో పోరాడుతారు? ఎలా పోరాడుతారు?

ప్రత్యక్ష సమస్యలలో చాలావరకు అత్యంత భయానకంగా కనిపిస్తాయి. వాటి సమాధానం కూడా సులభంగా కనబడదు. ప్రపంచం అంతా ఈ కారణంగానే చింతిస్తూ ఉంది. మహనీయులంతా ఎంత తలల బద్దలు కొట్టుకున్నా ఏ మాత్రం సమాధానం దొరకడం లేదు.

ఈ సమస్యలలో మొట్టమొదటిది- వాతావరణంలో నిరంతరం కలుస్తున్న విషం. పారిశ్రామిక కార్ఖానాలు వాయువును విషపూరితం చేస్తున్నాయి. శుద్ధ వాయువు కొరతతో శ్వాస ఆడక జీవుల ప్రాణాలు వదలవలసి రావచ్చు. పారిశ్రామిక ఉత్పత్తుల విష పూరిత రసాయనాలు జలాశయాలలో ప్రవహిస్తుంటాయి. ఆ నీళ్ళే తిరిగి మరల తాగడానికి వస్తాయి. నెమ్మదినెమ్మదిగా విషాన్ని సేవిస్తూ ఉండడం వలన దాని ప్రతిఫలం చివరకు మరణమే అవుతుంది. రసాయనిక ఎరువులు, కీటకనాశక విషాలు ఆహారంలో కలిసిపోయి ఆరోగ్యాన్ని అన్ని విధాలా నాశనం చేస్తాయి. వాయు కాలుష్యం కారణంగా వాతావరణంలో వేడి రోజురోజుకూ పెరుగుతూ ఉంటుంది. విశ్వ హిమ భాండాగారం కరిగి సముద్రంలో తుఫానులకు కారణమవుతుంది. భూమిపైన ఉండే రక్షణ కవచం కూడా చిరిగిపోతూ ఉంది. అంతరిక్షంలోని మారణ కిరణాలు ధరాతలాన్ని మాడ్చివేసే ప్రమాదం ముంచుకువస్తుంది.

కాలుష్య నివారణ వృక్షాలు-వనస్పతుల ద్వారా జరుగుతుంది.



వాటిని నిరాటంకంగా నరికివేస్తున్నాము. దీనివలన భూమి ఎడారిగా మారడం, భూసారం సముద్రంలోకి ప్రవహించి చేరడం, భయంకర తుఫానులు రావడం, వర్షపాతం తగ్గడం లాంటి ఎన్నో ప్రకృతి వైపరీత్యాలు ఉత్పన్నమయ్యే భయంకర పరిస్థితులు నిరంతరం పెరుగుతూ వస్తున్నాయి.

పరిశ్రమలలో బొగ్గు, ఖనిజ చమురు ఎంత ఎక్కువగా వాడుతున్నారంటే ఆ చిరకాల భూ సంపద అంతరించిపోయే కాలం అతి దగ్గరగా ఉంది. ఇంధనం లేకపోతే పరిశ్రమలు, వేగంగా నడిచే వాహనాలు భవిష్యత్తులో ఎలా నడుస్తాయి? ఇది ఒక పెద్ద ప్రశ్న. ఇక ఈ ప్రయోజనం కోసమే ఖనిజాలు కూడా అసాధారణ పరిమాణంలో వినియోగించబడతాయి. వాటి గనులు కూడా పరిమితంగానే ఉన్నాయి. వాటిని వెలికితీసే వేగాన్ని చూస్తే దగ్గరి భవిష్యత్తులోనే ఖనిజాల లభ్యత కూడా దుర్లభమవుతుంది.

భూమిని వేగంగా వనస్పతి-ఉత్పాదనల నుండి లాక్కొని నివాసాలు, పరిశ్రమలు, కార్యాలయాల కోసం వినియోగించడం జరుగుతోంది. ఉత్పాదక భూమి తగ్గిపోవడం వలన పశుపక్ష్యాదులు, ఇతర జీవ జంతువుల జీవనం కష్టతరమవుతుంది. భూమి సమతుల్యత కూడా దెబ్బతింటుంది.

పశువులు, వృక్షాలు, మనుషుల జీవనం పరస్పరం ఒక దానిపై మరొకటి ఆధారపడి ఉంటుంది. ఈ మూడింటిలో ఏది తగ్గినా నశించినా మిగిలిన రెండూ కూడా తుడిచిపెట్టుకు పోతాయి. చెట్ల ఆకులు,

పశువులు మరియు మనుషుల మల మూత్రాలతో భూసారం సురక్షితంగా ఉంటుంది. దీని ఆధారంగానే జీవధారులకు ఆహారం లభిస్తుంది. మేఘాలు వాటంతటఅవి వర్షించడానికి ఎంత సిద్ధంగా ఉన్నా దానికన్నా ఎక్కువగా భూమి మీది పరిస్థితులు వాటిమీద వర్షించడానికి వత్తిడి తెస్తాయి. ఇలాంటి వత్తిడి గనుక లేకపోతే ఎడారులలో ఏవిధంగా వర్షాలు ఉండవో, అదేవిధంగా ఇతర చోట్ల కూడా వాన చినుకుల కోసం తపించవలసి వస్తుంది. నీళ్ళు, గాలి లేకుండా జీవనం కొద్దిసేపు కూడా స్థిరంగా ఉండదు. ఇక ఆహార ఉత్పత్తి కూడా లేకపోతే, నిర్వహణా సాధనాల కొరతలో మనుషులు, ప్రాణులు ఏమీ జీవించలేవు. వనస్పతులతోనే ఎవరి జీవనమైనా స్థిరంగా ఉండగలదు. ప్రసుత్త కాల ప్రవాహం భవిష్యత్తులో అన్నివిధాలా అంధకారమయ్యే గతి విధులను అనుసరిస్తోంది.

ఇలా ఎందుకు జరుగుతోంది? ఎందుకు చేయవలసి వస్తోంది? ఈ విషయంలో ఒక విషయాన్ని గట్టిగా చెప్పడం జరుగుతోంది. అదే జనసంఖ్య అడ్డు అదుపులేకుండా పెరిగిపోవడం. అందుకు తగినట్లుగానే పెద్ద పెద్ద సాధనాలు అధిక సంఖ్యలో కావాలి. ఆహారం, జలం, ఇళ్ళు, పరిశ్రమలు, ఉద్యోగాలు, విద్యాలయాలు, చికిత్సాలయాలు మొదలైన అనేక సాధనాలు కావాలి. చేతులు ముడుచుకుని కూర్చుంటే పుట్టబోయే జన సముదాయానికి కావలసిన వ్యవస్థ ఎలా తయారవుతుంది? జనాభివృద్ధి అంత తేలికగా ఆగేది కాదు.



ఈ రోజులలో ఒక కొత్త ఉద్యోగం జన్మించింది - 'యుద్ధం'. ఇరవయ్యవ శతాబ్దంలో రెండు ప్రపంచ యుద్ధాలు, 200 ప్రాంతీయ యుద్ధాలు జరిగాయి. వాటిలో ఎంత యువశక్తి మరణించింది, ఎన్ని కుటుంబాలు అనాథలయ్యాయి. అనే మాట అటుంచితే యుద్ధ సామాగ్రిని తయారుచేయడంలో లగ్నమై ధనశక్తి, జనశక్తి, బుద్ధిశక్తులతో ఈ భూమిని ఎంతో సమున్నతంగా తయారుచేయగలిగేవారము. ఇప్పటి తయారీని చూసినా కూడా నిర్మాణాత్మక ప్రయత్నాల కంటే ధ్వంస రచనే అధికంగా ఉందని తెలుస్తుంది.

ఆర్థిక సమతుల్యత దెబ్బతిని పేదవారు ఇంకా పేదవారుగా, ధనవంతులు ఇంకా ధనవంతులుగా తయారవుతూ ఉన్నారు. ధనాశతో మార్కెట్లను చేజిక్కించుకోవడం కోసం ధనవంతుల కోరిక వలసవాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని, పెట్టుబడి దారీ వాదాన్ని సృష్టిస్తుంది. దాని ఫలితంగా దుఃఖం పెరుగుతూ ఉంటుంది.

వీటన్నింటి కారణంగా సామాన్య ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యం అన్నివిధాలా దెబ్బతింటోంది. ఈ రెండు క్షేత్రాలలో ఎంత ఎక్కువగా వృద్ధి చెందుతున్నాయంటే వాటిని నివారించే వైద్యులు, పరిశోధనలు, చికిత్సాలయాలు అన్నింటికీ కొరత ఏర్పడనుంది. రాబోయే రోజులలో ఆరోగ్యంగా జీవించడం అత్యంత కష్టంగా కనిపిస్తోంది.

చదువు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఉద్యోగమే అయితే నిరుద్యోగ సమస్యను ఆపడం చాల కష్టమవుతుంది. ఖరీదైన ఆడంబరాల కోసం వ్యాకులతకు గురిచేసే చదువు తన సంతులన కోసం జీతం లాగానే

లంచాలను కూడా సమానాంతర సాధనంగా మారుస్తున్నది. ప్రజలకు మంచి అనే పేరు మీద ప్రభుత్వం ఏది చేసినా అందులో 85 శాతం ఉద్యోగుల జీత భత్యాలకే ఖర్చవుతున్నదని చెప్పబడుతోంది. మిగిలిన 15 శాతం కూడా లబ్ధిదారులకు చేరుతున్నదో లేదో అది కూడా సందేహమే. అందులోనుంచి కూడా దళారులు అధిక భాగాన్ని దిగమ్రింగుతున్నా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

చెప్పడానికి ప్రజాస్వామ్యమే వాడుకలో ఉంది. శక్తి యొక్క సూత్ర- సంచాలకులు ఓటరే అని అనుకుంటారు. కాని ఓటరు ఏ విభ్రమలో వత్తిడుల మధ్య జీవిస్తున్నారో చూస్తే వివేకంతో నిర్ణయం తీసుకునే శక్తి కూడా లేకుండా పోయింది. పాలనా వ్యవస్థను చూస్తూ రాజతంత్రం, అధినాయకత్వవాదం కంటే ప్రజాతంత్రానికి తగిన గౌరవం లభిస్తున్నదా లేదా ? అని ఆలోచించవలసి వస్తుంది.

ప్రత్యక్షవాదం ఆదర్శాల పట్ల శ్రద్ధను ఒక్క కుదుపు కుదిపివేసింది. ఎలాగైనా సరే స్వార్థ సాధనే ప్రముఖ దృష్టికోణంగా మిగిలిపోయింది. మానవీయ గౌరవంతో ముడిపడియున్న శ్రేష్ఠత్వ చర్చ కేవలం వినడానికి, చెప్పడానికే పరిమితమైంది. దాని వ్యవహారిక అనుకరణ అతి కష్టం మీద ఎక్కడో అక్కడ మాత్రమే కనిపిస్తోంది. కపటం, నాటకం, మోసం ఇవే భక్తి – భగవంతుడు, క్రియా కలాపాలు, మత కళేబరాల రూపాన్ని సంతరించుకుంటున్నాయి. ఈ పరిస్థితులలో ఉజ్వల భవిష్య సంరచన ఉద్దేశ్యం ఏవిధంగా పూర్తవుతుందని ఎవరికైనా సందేహం కలుగుతుంది.



## 5. కఠిన సమస్యలకు సరళమైన సమాధానం

భూమిలో తగినంత సారం ఉన్నపుడే పంటలు, ఉద్యానవనాలు మొదలైన వాటి ద్వారా శోభాయమానమైన పచ్చదనాన్ని ఉత్పత్తి చేయవచ్చు. అదే చవిటినేలలు, ఉప్పునేలలు అయితే గడ్డిపోచ కూడా మొలవదు. భూమికి సంబంధించిన ఏ సంపదను ఆర్జించాలన్నా అది సమతులంగా ఉండడం అవసరం.

ప్రపంచంలో అనేక రకాలు సంపదలు, సౌకర్యాలు వృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అందుకోసం మానవీయ చైతన్యం ఆరోగ్యంగా, సమున్నతంగా ఉండాలి. ఇది వైభవ సంపాదనకు అనివార్యం. భూమి మరియు సాధనాల మీద ఆధిపత్యాన్ని చెలయిస్తూ ప్రణాళికా రచయితల మనసులు వికృతంగా ఉంటే ఏదయినా మంచి జరగడం అలా ఉంచితే కలహాలు, విధ్వంసాలనీ సృష్టిస్తుంది. వారి ద్వారా ఈ సమస్యలకు సమాధానం ఎలా లభిస్తుంది?

ఈ రోజులలో పతన పరాభావాల ఆపదలు కలహాల వాతావరణం ద్వారా ఏర్పడిన అరాచకత్వం గురించి వెనుక పేజీలలో చర్చించాము. వాటి నివారణకు ఈ రోజులలోనే కృషి చేయాలి. ఆలస్యానికి తావు లేదు. అవకాశం చేజారిపోయిన తరువాత పశ్చాత్తాపపడడం తప్ప చేయగలిగిందేమీ ఉండదు. క్షయరోగాన్ని దూరం చేయడం ప్రథమ కర్తవ్యం. తర్వాత క్షీణించి జీర్ణించిపోయిన శరీరాన్ని సక్రమమైన స్థితికి

తీసుకువచ్చి బలహీనత తొలగిపోయి సమర్థవంతమైన సమర్ధ మనిషిలా జీవించగలిగే విధంగా తయారుచేయాలి.

మస్తిష్కం వికృతంగానూ, హృదయం కఠినంగాను, రక్తం కలుషితంగాను, జీర్ణవ్యవస్థ అస్తవ్యస్తంగాను ఉండి శరీర అవయవాలన్నీ విషాణువులతో నిండిపోయి ఉన్నపుడు వస్త్ర, ఆభరణాల అలంకరణ, చందన లేపనం, అత్తరు , సుగంధ తైలాల మర్ధన ఎందుకూ పనికిరాకుండా పోతుంది. వస్త్రా భరణాలను సేకరించి మరియు దిండు క్రింద బంగారు నగల మూట ఉంచినా కూడా ఏమీ జరగదు. అందమైన, ఆరోగ్యవంతమైన శరీరం కలవారు పేదరికంలో కూడా నవ్వుతూ, నవ్విస్తూ జీవిస్తారు. రాబోయో రోజులలో ఎదురయ్యే సమస్యలను కూడా ధైర్యంగా ఎదుర్కుంటారు. ఏదోవిధంగా ప్రగతికి కావలసిన సరంజామాను సేకరించుకుంటారు. నిజానికి మహత్యం సాధనాలు, పరిస్థితులది కాదు, వ్యక్తిగత ఆరోగ్యం, ప్రతిభ మరియు దూరదృష్టిది. ఇవన్నీ లభిస్తే కొరత అనే ఫిర్యాదూ ఉండదు. ఎన్ని రకాల ఆటంకాలు ఎదురైనా అభ్యుదయ సాధనలో ఎటువంటి బాధా ఉండదు.

సగటు నాగరికుని జీవితాన్ని స్వీకరిస్తే మీద విస్రృతమైన పొలాలలో, గ్రామాలలో నివసించవచ్చు. వాయు మండలాన్ని, వాతావరణాన్ని వికసింపజేస్తూ, సంతృప్తికరంగా తయారుచేయడంలో



సహకరించవచ్చు. ప్రాచీన కాలంలో సంస్కారవంతమైన తరం ఇలాగే ఉండేది. కేవలం చేతుల శ్రమతోనే జీవితానికి కావలసిన అన్ని సాధనాలను అతి సులభంగా సంపాదించుకునేవారు. కాలుష్యం అన్నమాటే వినిపించేది కాదు. గ్రామీణ ప్రతిభ నగరాలకు వలసపోయే ఆపదా ఉండేది కాదు. గ్రామాలు, దారిద్ర్యంతో వెనుకబాటుతనంతో నిర్జీవమై ఉండేవి కావు. కిక్కిరిసి, మురికి కూపాలుగా మారిన నగరాలు అసాంఘిక వాతావరణ కేంద్రాలుగా తయారయ్యేవి కావు. ఇపుడు కూడా పురాతన పద్దతిని అవలంబించగలిగితే ఏ సమస్యల కారణంగా సర్వత్రా హాహాకారాలు వినిపిస్తున్నాయో ఆ సమస్యలే ఉత్పన్నం కావు.

'సాదా జీవనం-ఉన్నత ఆలోచనల' సిద్ధాంతాన్ని ఆచరించడం తోనే ప్రస్తుత సమస్యలన్నీ మటుమాయమవుతాయి. నేరాల సంఖ్య ఎంత ఎక్కువైనా ఉండవచ్చు గాక ప్రతివ్యక్తి నిజాయితీ, తెలివి, పరాక్రమాలతో కష్టపడి సంస్కారవంతమైన నాగరిక జీవనాన్ని జీవించడం ప్రారంభిస్తే ఆవరించియున్న సమస్యల అంధకారం తొలగిపోవడం ప్రారంభమవుతుంది. ప్రతి శరీరానికి అన్నాన్ని, బట్టను, ప్రతి తలకు నీడను, ప్రతి చేతికి పనిని ఇవ్వగలిగినన్ని సాధనాలు ఈ ప్రపంచంలో ఉన్నాయి. మరి పేదరికం- పెద్దరికం (సంపన్నత) అన్న తేడా కూడా ఎందుకుంటుంది? అనైతికము, దుఃఖదాయకమూ

అయిన జాతి, లింగ వివక్ష కూడా ఎందు కుండాలి?

మనుషులు స్నేహంతో సహకరించుకోవడానికి పుట్టారు తప్ప కోట్లాడుకొని చావడానికి, నశించిపోవడానికి కాదు. ఈ పీకులాట అనేది లేకపోతే ఏకత్వ సమానత్వ సాధనలో ఎదురయ్యే కష్టాలన్నీ తొలగిపోతాయి. యుద్ధ ప్రయోజనాల కోసం వెచ్చిస్తున్న సంపదను, శక్తిని, ప్రతిభను నవ నిర్మాణ ప్రయోజనాల కోసం లగ్నం చేయగలిగితే మనం ఊహిస్తున్న 21వ శతాబ్ద ఉజ్వల భవిష్యత్తు కల్పనలన్నీ పది సంవత్సరాల లోపే సాకారమవుతాయి. దీనికి మార్గం ఒక్కటే. ప్రాంతీయ సాధనాలతో చిన్న చిన్న విద్యుత్ కేంద్రాలను, జనరేటర్ స్థాయిలో ఏర్పాటు చేసుకొని ఆ విద్యుత్ ఉత్పాదనతో రెండు హార్స్‌పవర్స్‌తో నడిచే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటి సంయుక్త నిర్వహణతో ఆధునిక అవసరాలను తీర్చుకోవచ్చు. ఈ విధమైన ఉత్పత్తులను నినియోగించడానికి ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలి.

పాలనావ్యవస్థ అంతా ఖరీదైన, కర్తవ్య విముఖమైన ఉద్యోగుల ప్రణాళికల ఆధారంగా నడుస్తోంది. ఈ ఉద్యోగులు యజమానికే యజమానులుగా తయారై కూర్చున్నారు. ఇలాంటి స్థితిలో జన కళ్యాణానికి కావలసిని వాస్తవిక వ్యవస్థ ఏర్పడాలనే ఆశ అడియాసే అవుతుంది. పరిపాలన పరస్పర సహకారం ఆధారంగా వికేంద్రీకరించబడాలి. వ్యవస్థ అంతా సేవాభావంతో నిర్వహించబడాలి.



అలాంటి పాలనే ఆదర్శవంతమైనదిగా నిలుస్తుంది. దాని ద్వారానే భౌతికంగా, ఆత్మికంగా సమగ్ర ప్రగతి సాధ్యమవుతుంది.

సమాజాన్ని అసంఖ్యాక వికృతులు, వ్యక్తులను అసంఖ్యాక సమస్యలు చుట్టుముట్టి ఉన్నాయి. వాటి ప్రతి ఒక్కదానిని వేరు వేరు సమస్యగా భావించి వేరు వేరు పరిష్కారాలు ఆలోచించడంలో ప్రపంచంలోని విశిష్ట ప్రతిభావంతులు తమ తమ పద్ధతిలో చికిత్సను, ఉపాయాలను కనిపెట్టడంలో తలమునకలై ఉంటారు. కాని వారి వలన ఏదీ సాధ్యం కావడం లేదు. వైద్యశాలలు, వైద్యులు, మందులు మరియు అన్వేషణల మీద అపరిమితమైన ధనబలాన్ని, ప్రజాబలాన్ని వినియోగించినా కూడా రోగాలు అదుపులోకి రావడంలేదు. రక్షక భటులు చట్టం, న్యాయస్థానాలు, కారాగారాలు మొదలైనవన్నీ నేరాలను అదుపు చేయలేకపోతున్నాయి. ' పేదరికాన్ని తొలగించండి అనే నినాదం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. కాని వాస్తవం ఏమిటంటే అనాలోచిత చింతన. దుర్వ్యసనాల గుదిబండలతో బ్యాంకులు భారీగా అప్పులు, ఋణాల మాఫీ లాంటి వరాలిస్తున్నా కూడా సమస్య తీరడం లేదు. రాబోయే రోజులలో ఈ సమస్యలన్నీ ఎక్కడినుండి వస్తున్నాయో అందరూ చూస్తారు. రాబోయే రోజులలో అసంఖ్యాకమైన గుడ్లకు– పిల్లలకు జన్మనిచ్చి వాటి పోషణకు సమస్త తేనెటీగలకు పని చెప్పి సమస్త సమస్యలకు మూల కారణమయ్యే ఆ రాణీతేనెటీగను అన్వేషించాలి.

## 6. నవనిర్మాణ చైతన్యం అసమర్థురాలు కాదు

ప్రాంతీయ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, సమయానుగత చిన్న చిన్న సమస్యలకు కొద్దిపాటి ఆలోచనతో ఉపాయాలను వెదికి పట్టుకోవచ్చు. అయితే ఆపదలు విస్తృత రూపంలో ఎదురైనపుడు వాటి పరిష్కారానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేయాలి. కుళాయి నుండి వచ్చే నీళ్ళు కొద్దిమంది అవసరాలను మాత్రమే తీర్చగలదు. కాని ఎండిపోయిన ఒక విశాల భూభాగం అవసరాలు తీర్చాలంటే పెద్ద పెద్ద ఉపాయాలే ఆలోచించాలి. భగీరథుడు అదే చేశాడు. ఆయన హిమాలయాలలో బంధించబడియున్న జలరాశిని విశాల ప్రాంతాలలో పరిగెత్తించడానికి నడుం కట్టాడు. ఫలితంగా దాని ప్రభావంలోకి వచ్చే ప్రాంతానికి సముచిత నీటివ్యవస్థ ఏర్పాటు కావడం వలన అందంగా, సమృద్ధిగా తయారైంది.

బుద్ధిమంతులు, శక్తిశాలురు ఈనాటి సమస్యలను అవసరాలను తెలుసుకోనయితే తెలుసుకోగలరు. కాని వాటికి ఉపాయాలను అన్వేషించే సమయంలో ఈ సంసారం కేవలం పదార్థాలతో అలంకరించబడిన దుకాణంగానే చూస్తారు. వాటిలో కొన్నింటిని ఇటునుండి అటు మార్చడం, ఉపయోగపడని వాటిని తొలగించి, ఉపయోగకరమైన వాటిని ఒకచోట చేరిస్తే చాలనుకుంటారు. ఈనాటి ప్రయత్నాలన్నీ ఇలాగే జరుగుతాయి. గాలిలో నిండిన విషాలను పీల్చివేసి వాయు కాలుష్యాన్ని నివారించే కొత్త వాయువు( గ్యాస్) ను కనుగొనే ప్రయత్నం జరుగుతున్నది. ఆహార సమస్యను



పూరించడానికి ఒకటిని పది మొక్కలను పెంచే భారీ ఎరువుల పరిశ్రమలు నెలకొల్పబడుతున్నాయి. కాని మూలకారణంపై దృష్టి సారించకపోతే, కొరత, అసంతృప్తి మరియు కలహాలు ఏవిధంగా నివారింపబడతాయి? ఇది ఆలోచించే తీరిక ఎవరికీ ఎందుకుండదో?

దెబ్బ తగిలిన చోట మలాం పట్టీ వేయవచ్చు. కాని రక్తమంతా విస్తరించియున్న 'రక్త కేన్సర్'ను మలాంపట్టీ ఎలా తగ్గిస్తుంది? ఒకరోజు ఎవరైనా ఎవరికైనా ఉచితంగా భోజనం పెట్టగలరు. కాని రాబోయే రోజులలో ఎవరికి వారు స్వశక్తితో వారి అవసరాలను తీర్చుకోవలసి వస్తుంది. ఇందుకోసం ఎంతటి దాన వీరుడైనా నిరంతరం దానం చేయగలిగేంత భాండాగారాన్ని కలిగియుండడం అసాధ్యం.

ఈ రోజులలో శారీరక, మానసిక, ఆర్థిక, పారివారిక స్థాయిలో అసంఖ్యాక సమస్యలు వ్యక్తుల ముందు సరికొత్త రూపాన్ని సంతరించుకుని వస్తున్నాయి. వాటన్నింటిని నివృత్తి చేసుకోవడానికి తమ స్వంత ఊహలు, కల్పనలను వికసింపజేసుకోవాలి. ప్రతిరోజు వాకిలి ఊడ్చి శుభ్రం చేసే విధంగా అవసరమైన పరిష్కారాన్ని ఆలోచించి ఆచరణలో పెట్టగలగాలి.

నిజానికి మనిషి యొక్క చింతన, చరిత్ర మరియు వ్యవహరణ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. అతని స్థితి ఉన్మత్తస్థితిగా తయారైంది. ఇక అసంబద్ధ కార్యాలు చేయడం మొదలుపెట్టాడు. తత్ఫలితంగా తనకు, ఇతరులకు కూడా ఆపదలే ఉత్పన్నమవుతాయి. పిచ్చెక్కిన వ్యక్తి నాశనం చేసిన వాటికి మరమ్మత్తులు చేయవలసిందే. దానితోపాటు భవిష్యత్తులో కూడా అదే దుందుడుకుతనానికి

అలవాటుపడే ఆ ఉన్మాదాన్ని కూడా ఆపాలి.

మనిషి ఆటంకాలను తొలగించుకునే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. నిరాశపరిచే అనుమానాల అడ్డుగోడలు పెరుగుతూ పోతాయి. ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన విషయం మరొకటుంది. సాధారణ ప్రజలు **తమ స్వంత సమస్యలను ఏదో విధంగా పరిష్కరించుకుంటూ ఉంటారు. కాని విస్తృత ఆపదలను అందరూ కలిసి నివృత్తి చేసుకోవాలి. తుఫాను వచ్చినా, మహమ్మారి రోగాలు వ్యాపించినా సామూహిక ప్రణాళికలే పనిచేస్తాయి.** పురాతన భాషలో ఇలాంటి గొప్ప పరివర్తనను యుగ పరివర్తన లేదా అవతారాలు అవతరణ లాంటి పేర్లతో పిలిచేవారు. ఈ తుఫాను, లాంటి పరివర్తనను మహావిప్లవం అని కూడా అంటారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సంఘర్షణ రూపంలో విప్లవాలు ఉత్పన్నమవుతూ ఉంటాయి. కాని మహావిప్లవాల కోసం దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించవలసి ఉంటుంది. అవినీతితో పోరాడడంతో పాటు నవనిర్మాణానికి కావలసిన అడుగులు కూడా వేయాలి. మన ఈ కాలంలో అదృశ్యంగా పక్వానికొస్తున్న కలగాపులగానికి మహావిప్లవం అనుకున్నా, యుగపరివర్తన అని చెప్పినా 21 వ శతాబ్దపు ఉజ్వల భవిష్యత్తు సంరచనలాంటి ఏ పేరు పెట్టినా ఎటువంటి ఆక్షేపణా ఉండదు.

అత్యంత విశాలమైన ప్రాంతాన్ని ప్రభావితం చేసే 600 కోట్ల మానవుల అవాంఛనీయ ఆలోచనా విధానాన్ని సరియైన మార్గంలో



పెట్టే బృహత్కార్యం ఎవరో ఒక వ్యక్తి చేయలేడు. అయితే నిరుత్సాహ పడనవసరం లేదు. ఇలాంటివి ఎన్నో పురాతన కాలంలో కూడా అనేక సార్లు జరిగాయి. మనిషి నిరాశపడడం మొదలుపెడితే సరికొత్త ధైర్యాన్ని నింపడానికి సరికొత్త రూపంలో ప్రభాత కాల అరుణోదయం లాగా నూతన ప్రచండ ప్రవాహం ఉదయిస్తూ వచ్చింది. ఈ ప్రవాహము ఎంత గొప్ప మార్పులు చేర్పులనైనా సులభంగా చేయగలదు.

పూర్ణిమ రోజున సముద్రంలో వచ్చే ఆటుపోట్లు ప్రశాంత సాగరాన్ని ఆకాశానికి ఎగిరిపడేలా చేస్తాయి. ఇదంతా చేయడం మనిషికి కష్టం కావచ్చు. కాని ప్రకృతికి ఇలాంటివి క్రీడా వినోదం లాంటివి. అది రాబోయరోజులలో విశాలమైన గ్రహాలను సృష్టించడం, తొలగించే తమాషా ఆటలు ఆడడంలో మదించిన పిల్లవాడిలా నిమగ్నమైపోతుంది. సృష్టికర్త శక్తిమీద, సామర్ధ్యం మీద విశ్వాసం ఉన్నవారు ఎలా ఆలోచించాలి అంటే మురికి ఎంత అసహ్యంగా ఎంత ఎక్కువ పేరుకుని ఉన్నా భారీ తుఫాను, కుండపోత వర్షంలో నిలువలేదు. నాశనం చేయడంలో మానవుని క్షుద్రశక్తి ఎంత పనిచేసినా, ఈ భూలోక సుందరనందన వన వ్యవస్థాపకుడు ఎవరు ఎన్ని కుతంత్రాలు పన్ని దానిని ఈవిధంగా నాశనం కానివ్వడం, దుర్మార్గుల హస్త లాఘవం రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంటుంది. కాని విశ్వానికి రక్షణ కల్పించే సృష్టి సమతుల్యతను కాపాడే బాధ్యత అప్పజెప్పబడిన దేవశక్తులు ఎప్పటికీ అచేతనంగా పడి ఉండవు.

రాబోయే రోజులలో మృత్యువు భయంకరమైన రక్తపాతాన్ని సృష్టించి ప్రతిక్షణం అసంఖ్యాకులను కబళించివేస్తూ ఉంటుంది. ఇంత జరుగుతున్నా కూడా నిర్మాణదేవత మృత్యుదేవత సవాలును నిరంతరం స్వీకరిస్తూనే ఉంటుంది. మరణించేవారి కంటే జన్మించే వారి సంఖ్య ఎప్పుడూ ఎక్కువగానే ఉంటూ ఉంది. అలా కాకపోతే ప్రాణుల వృద్ధి ఆగిపోతే నెమ్మదినెమ్మదిగా ప్రాణులన్నీ ఏనాడో అంతమై పోయి ఉండేవి. కాని అవి వాటి వంశాన్ని నిరంతరం వృద్ధి చేసుకుంటూనే ఉన్నాయి. వాతావరణం ఎంత నిరాశాజనకంగా ఉన్నప్పటికీ, ఆలోచనాపరులలో ఏ ఒక్కరూ ధైర్యాన్ని పోగొట్టుకోకూడదని పై విషయం స్పష్టం చేస్తుంది. మనిషి కేవలం భ్రష్టచింతన, భ్రష్టాచరణలోనే ఉంటాడని ఎవరూ అనుకోకూడదు. మానవత్వం ఆయా సమయాలలో ఆశ్చర్యకరమైన మలుపులు తీసుకొని దేవ మానవుల నవ వసంత చిగురుటాకులను, నవ జీవనాన్ని, పూలు-పళ్ళు సంపద అన్ని దిక్కులా అట్టహాసం చేస్తూ కనబడుతూనే ఉంది. వర్ష ఋతువు అసంఖ్యాక వనస్పతులు, జీవ జంతువుల కొత్త పంటను ఉత్పన్నం చేసే సుగంధాన్ని తనలో దాచుకున్నట్లు, దేవ మానవులు, మహామానవులు, దేవపురుషులు, మహనీయులు, సంస్కర్తలు, నవనిర్మాతలు ఉత్పన్నమవుతూ ఉంటారు. రాబోయే రోజులలో నవ నిర్మాతల ఒక కొత్త తరం మనలో నుండే వికసిస్తుంది. వారి ముందు ఇప్పటివరకు వచ్చిన సాధువులు, సంస్కర్తలు మరియు అమరవీరుల శ్రమ అంతా చిన్నదిగా కనిపిస్తుంది.



## 7. దేవమానవుల అవతరణ

ఇన్ని పనులను ఎవరు చేస్తారు? నరకాన్ని స్వర్గంగా మార్చే ప్రక్రియకు ఆధారం ఏమిటి? ఈ ప్రణాళిక ఆచరణలోకి వచ్చే విధి వ్యవస్థ ఎలా తయారవుతుంది? ఇలాంటి అనేక అసమంజసమైన ప్రశ్నలు అసంఖ్యాకుల మనసులలో ఉత్పన్నం అవుతూ ఉండవచ్చు. అది సహజం కూడా. ఎందుకంటే పెద్ద పర్వతం లాంటి దిబ్బను, సముద్రం లాంటి లోతైన కందకాన్ని సమతలంగా చేసే విషయం నిజంగా ఆశ్చర్యకరమైనదే. అనేకసార్లు అది జరుగుతుందనే విశ్వాసం కూడా ఉండదు. అయితే శ్రద్ధాపరులు విశ్వాసాన్ని పోగొట్టుకోవలసిన అవసరం లేదు. చేతులు కానరిని, దట్టమైన అంధకారం అలుముకున్న దీర్ఘ నిశిరాత్రిలో బోర్లా తిరిగ పడుకోవడం తప్ప మరేమీ తోచదు. బ్రహ్మముహూర్తం, ఉషాకాలం మరియు అరుణోదయాల పరంపర మధ్యాహ్నానికి వేడినిచ్చే సూర్యుడిగా మారితే ఆశ్చర్యం ఉండదు. దీనినే అసాధ్యం సుసాధ్యం కావడం అంటారు. ఇలాంటి అసంఖ్యాక చమత్కారాలు రాబోయే రోజులలలో మనం చూస్తాము. ఇక ప్రతికూలత అనుకూలతగా మారడంలో ఎవరికైనా ఆశ్చర్యం ఎందుకుంటుంది? వెంట్రుక కొన కంటే సూక్ష్మ వీర్యకణం కూడా కొద్ది రోజులలో ఆడి-పాడే శిశువుగాను, తరువాత పరాక్రమవంతుడైన యువకునిగా తయారుకాగలిగినప్పుడు ఉపయోగకరమైన పరివర్తన గురించి ఎవరికైనా అవిశ్వాసం ఎందుకుండాలి.

యుగాలు మారుతూనే ఉన్నాయి. గత సత్యయుగం తన సోమరి

నిద్రను వదిలి మరల తన వ్యవహారాలను నిర్వహించుకుంటే అందులో సంభవం- అసంభవం లాంటి ఊహాపోహలకు తావెక్కడుంటుంది. మనిషికయితే చీమను కూడా పుట్టించడం సాధ్యం కాదు. కాని భగవంతుడు ఈ ధరాతలం మీద క్షణక్షణానికి చిత్ర- విచిత్రమైన ఆకారాలుగల కోట్లాది ప్రాణులను ఉత్పన్నం చేస్తూ ఉంటాడు. ఆస్తికులు కనీసం ఈ విషయాన్నయినా మరచిపోకుండా ఉండాలి. **ప్రస్తుత యుగ పరివర్తన ఎవరో ఒక వ్యక్తికి సంబంధించిన ప్రణాళిక కాదు. దీని వెనుక మహాకాలుని దృఢ సంకల్పం పనిచేస్తూ ఉంది. ప్రకృతి నూతన సంరచనకు కావలసిన వాతావరణాన్ని తయారుచేయడం ప్రారంభించింది. ఈ దివ్యదర్శనాన్ని సరియైన సమయంలో చూడగలిగినవారు అదృష్టవంతులనే చెప్పాలి. మహాకాలుని సవాలును స్వీకరించి అడుగు ముందుకు వేసిన వారిని అంగదుడు- హనుమంతుడు, నల-నీలులు లాంటి వారితో పోల్చినా అది తక్కువే అవుతుంది.**

ఈ రోజులలోనే ఒక ప్రచండమైన జ్వాజ్వల్యమానమైన తార ఒకటి ప్రకాశించబోతున్నది. దాని ఎత్తుకు ఎగసిపడుతున్న జ్వాలలు ప్రపంచమంతా విస్తరించియున్న కర్మవీరులు, వేదనాశీలురైన మానవులను ఒక్క కుదుపు కుదిపి నిలబెడుతుంది. కార్యరంగంలోనికి దూకే విధంగా ప్రోత్సహిస్తుంది. ఈ దేవ సముదాయం చూడడానికి కోతులు- ఎలుగుబంట్లులాగా ఉన్నా అసాధ్యాన్ని సుసాధ్యం చేయడంలో సమర్ధవంతంగా శ్రమిస్తారు. భగవంతుని మీద నమ్మకం ఉన్నవారు భగవంతుని అనుగ్రహం ఉన్నచోట అసాధ్యమనేదే ఉండదని



తెలుసుకుంటారు.

ఆవేశ ఋతువు వచ్చినపుడు జటాయువు లాంటి స్వల్ప ప్రాణి మహాయోధుడైన రావణునితో నిర్భయంగా పోరాడుతుంది. ఉడుత శ్రద్ధగా శ్రమదానం చేయడం మొదలుపెడుతుంది. పేదరాలయిన శబరి తను దాచుకున్న రేగుపళ్ళను భావోద్వేగంతో సమర్పిస్తుంది. కుచేలుడు శ్రీకృష్ణుడికి అటుకుల మూటను సమర్పించడంలో ఎటువంటి బిడియమూ అడ్డుపడలేదు. దైవీ అనుగ్రహం అదృశ్యంగానే ప్రవహిస్తుంది. దీని ప్రభాంవల్ల నవ నిర్మాణ దేవత జోలెలో సమయ దానము, అంశ దానములే కాక ఇంకా ఎక్కువ సాహసము తెచ్చుకుని హరిశ్చంద్రుని వలే తన రాజ్యాధికారాన్ని, తనను, భార్యాపిల్లలను కూడా అమ్మివేయడంలో వెనుకాముందు ఆలోచించరు. దైవీ ఆవేశం ఎవరిలో వస్తుందో, వారు ఆదర్శాల పట్ల సమర్పణ భావంతో జీవించకుండా ఉండలేరు.

ఇదే మహాకాలుని అదృశ్య అగ్నిశిఖ. దానిని భౌతిక నేత్రాలతో చూడలేము. అయినా ప్రతి జాగృత వ్యక్తితో కొన్ని గొప్ప కార్యాలు చేయించకుండా వదలదు. ఇలాంటి వ్యక్తులు సముదాయం కలిసి మెలసి అవాంఛనీయ పరిస్థితులకు విరుద్ధంగా నిర్ణయాత్మక యుద్ధాన్ని ప్రకటించినప్పుడు, విశ్వకర్మలాగా నూతన ప్రపంచాన్ని తయారుచేసి నిలబెడితే గ్రుడ్డివారు కూడా ఏదో చమత్కారం జరిగిందనేది చూడగలుగుతారు. పతన లోతుల్లో వేగంగా పడిపోయే “వాతావరణం” ఏదైనా నక్షత్ర శాల ద్వారా ప్రయోగించబడిన ఉపగ్రహం తరహాలో పైకి లేచి దాని నియమిత కక్షలో వేగంగా పరిభ్రమించడం

ప్రారంభిస్తుంది.

నేటి యుగ అవతారం ప్రతి ఒక్కరికీ రెండు సందేశాలను వినిపిస్తుంది. ఒకటి ఆత్మ పరిష్కరణ, రెండు-సత్ప్రవృత్తుల సంవర్ధన. ధ్వంసం మరియు నిర్మాణం ఈ రెండు ప్రక్రియలూ ఈ రోజులలో వేగంగా జరుగుతాయి. నిరర్ధక కొండ దిబ్బలు పడిపోతాయి. భయంకరమైన గోతులు పూడుకుపోయి అంతా సమతలంగా చేస్తూ పోతుంది. అలాంటి సమతల ప్రాంతంలో నందనవనాలు మరియు చందనవనాల లాంటి అసంఖ్యాక వనాలను పెంచవచ్చు.

అంతరిక్షం నుండి భూమిమీదకు యుగచేతన గంగావతరణ లాగా భూమి మీదకు దిగుతుంది. మత్స్యావతారాన్ని వెనుకకు నెట్టివేసే వేగంతో ముందుకు సాగుతుంది. దాని కార్యరంగం అపరిమితంగా ఉంటుంది. జలభూమ్యాకాశాలన్నీ దాని పట్టులోకి వస్తాయి.

అప్పుడిక ఏమవుతుంది? జవాబు - **ఆలోచనా పరివర్తన, కరుణతో నిండిన భావ-సంవేదనలు, వ్యక్తులలో సంయమనం, కార్యక్రమాలలో ఆదర్శవాద పరాక్రమం. ఈ మాత్రపు నవ సంఘటన ప్రపంచానికి చాలు. సంఘటనలతోనే తన ప్రపంచాన్ని నడిపిస్తుంది.** తద్వారా సురసా, సింహికా, తాటకి మరియు శూర్పణఖ లాంటి వికృత రూపాలను ధరించిన ఈనాటి సమస్యలన్నీ తమ అస్తిత్వాన్ని కోల్పోతాయి. ఇక సృజనము, అభ్యుదయము, నిర్మాణాత్మకత ఏమి నిశ్చయించుకున్నాయి అంటే సాధనాల కొరత ఉండే సత్యయుగం కంటే ఈనాడు సాధన- సంపత్తులు, బుద్ధి కౌశలం ఎక్కువగా ఉన్న కారణంగా అవి కేవలం సత్యయుగ పునరావృత్తియే గాక భూమి



మీద స్వర్గం అవతరింపజేస్తాయి.

పురాతన దుర్గావతరణ కథ ఇపుడు కొత్త సొగసులు దిద్దుకొని నూతన రూపంలో అవతరించడానికి సుముఖంగా ఉండడమే గాక ఉత్సాహంగా కూడా ఉంది. దేవ మానవులు తమ సంయుక్తశక్తిని మొదటిసారిగా సంఘటితం చేస్తారు. గత కాలంలో జ్ఞాన, కర్మ, భక్తి సాధనలు చేశాం. కానీ సంఘటిత శక్తిని జాగృతం చేయలేకపోయామనీ, దాని ప్రభావం వ్యాపించిన చోట అత్యున్నత ప్రకాశాన్ని వ్యాపింపచేయలేకపోయామనీ వారందరికీ తెలిసింది. వారు గత పొరపాట్లను సరిదిద్దుకోవాలని నిర్ణయించుకున్నారు. జీవం ఉన్న మనుషులందరిలో దైవత్వాన్ని ఉదయింపజేయాలనే దృఢ సంకల్పంతో కార్యక్రమాలు తయారుచేసుకున్నారు.

విశ్వచేతన తన రీతి-నీతి మరియు దిశాధారలలో ఉజ్వల భవిష్యత్తును రచించే విషయాలన్నింటినీ తనలో పరిపూర్ణంగా సమావేశము చేసుకొన్నట్లుంది. ఆ ఘోషయే దశ దిశలా వినిపిస్తోంది. దాని అరుణోదయ ప్రతిబింబం అంతరిక్షంలోని ప్రతి విభాగంలో కనిపిస్తోంది. ఎవరి పాంచజన్యము ఒకే శంఖారావం వినిపించేస్తోంది. మార్పు- మార్పు- మార్పు - అత్యున్నత మార్పు- సమగ్ర మార్పు. ఇదే రాబోయే కాల స్వభావం, నియతి. మానవత్వం ఎవరిలో జీవించి ఉందో వారంతా ఇదే ఆలోచిస్తారు. ఇదే చేస్తారు. దాని పరివర్తన ప్రక్రియ వ్యక్తితో ప్రారంభమై పరివారాన్ని, పరిసరాలను ప్రభావితం చేస్తూ సమాజం మొత్తానికి మహాకాలుని అభినవ నిర్ణయాలను తెలియజెప్పి, తదనుగుణంగా తయారుచేస్తుంది.

## 8. విద్యపేరుతో చదువు

జీవనయాపనకు అనేక వస్తువులు అవసరమవుతాయి. అనేక సాధనాలు సంపాదించాలి. రాబోయే రోజులలో సమస్యలను పరిష్కరించవలసి వస్తుంది. అయినా ప్రాధాన్యం ఇవ్వవలసిన తత్వం ఒక్కటే. శ్వాస తీసుకోవడం, ప్రాణాలను కాపాడుకోవడం. దీనికి తగిన ఏర్పాట్లు జరుగుకపోతే జీవితమే అంతం అవుతుందని తెలుసుకోవాలి. శ్వాస ఆడకుండా ఎవరైనా ఎంత సమయం జీవించగలరు?

వ్యక్తులు, సమాజం మరియు ప్రపంచం ముందు అసంఖ్యాక సమస్యలు నోరుతెరుచుకుని నిలబడ్డాయని, అవి పెనుసవాలుగా మారాయని అనిపిస్తోంది. దట్టమైన అంధకారంలో కాంతి కిరణాలు ఎక్కడనుండీ ప్రసరించడం లేదు. విజ్ఞానమూ సముచిత జవాబు ఇవ్వలేకపోతోంది, బుద్ధిమంతుల విలక్షణ బుద్ధి సైతం పనిచేయడం లేదు.

నేరాలు పెరగడం, జనాభా తీవ్ర వేగముతో నాలుగురెట్లు చొప్పున విస్తరించడం, మానసిక రోగాల ఆక్రమణ, ప్రతి చోటా విషాన్ని విరజిమ్ముతున్న కాలుష్యం, దారిద్ర్యం, నిరక్షరాస్యత లాంటి అనేక సమస్యలు భయానికి, దుఃఖానికి కారణమవుతున్నాయి. రాజకీయ రంగంలో సైతం నిరాశే రాజ్యమేలుతుంది. అరాజకత్వం నగ్నంగా నాట్యం చేస్తోంది. మత ప్రచారకులు, పురోహితులు ఒకప్పుడు సత్యయుగానికి వెన్నుముకగా నిలిచి తమ గౌరవాన్ని చాటుకునేవారు.



అయితే ఇప్పుడు అక్కడ కూడా వంశం, వేషాలే తమ జయ జయ ధ్వానాలను వినిపిస్తున్నాయి. కర్తవ్యాన్ని మరిచిపోయారు. అధికారాలను చలాయిస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఎలాంటి అనర్థాలు జరుగుతున్నాయో తెలియదు. వీటిని ఎవరు నివారిస్తారు? ఎలా నివారిస్తారో? ఊహకు కూడా అందదు.

మానవీయ చైతన్యం భ్రాంతికి, వ్యామోహానికి గురికావడమే అంతా తారుమారైందనే తథ్యాన్ని వేయి సార్లు తెలుసుకోవాలి, లక్షలసార్లు తెలియజెప్పాలి. ఆలోచనలోను, పనిలోను, నడవడికలోను, మానవీయ గౌరవాన్ని మరచిపోగూడదు. ఇదే అనుసరించదగ్గ ఏకైక సూత్రం. సహకారం, ఔదార్యం ద్వారా, సర్వజన ప్రియ కార్యాలద్వారా స్వార్థాన్ని తగ్గించుకోవాలి. అలాంటి ఉత్సాహం ఉదయించాలి. తాత్కాలిక లాభాలకు ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల దీర్ఘకాల దూరదృష్టి వివేకం నశించిపోకూడదు. పూర్వాగ్రహములు స్వతంత్ర్య చింతనకు అడ్డురాకూడదు. ఈ స్థాయిలో, మానసిక స్థితిని సమతుల్యంగా ఉంచుకోగలిగితే ప్రస్తుతం మనిషి వద్ద ఉన్న ఇంత తెలివి, సంపద, శక్తి ఆధారంగా వినాశనాన్ని వికాసంలోకి మార్చవచ్చు.

ఇదే స్థాయికి చెందిన ప్రఖర ప్రతిభ రాబోయే రోజులలో విపరీతంగా కురవనున్నది. అది అందరినీ ప్రభావితం చేస్తుంది. సరియైన పరిష్కారాన్ని ఆలోచించడం, సరియైన అడుగులు వేయడం జరుగుతుంది. వ్యక్తిత్వాలు దైవత్వ స్థాయిలో పెరిగితే భూమి మీదే స్వర్గవాతావరణం, సత్యయుగ సుఖ శాంతుల అభినవ నిర్మాణం జరుగుతూ కనిపిస్తుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

ఇద్దరు సఖులుండేవారు. ఒకటి విద్య–రెండు చదువు (శిక్ష). విద్య రాజకుమారి. చదువు చెలికత్తె. ఇద్దరి పోలికలు ఒకలాగే ఉండేవి. ఇద్దరూ ఒకరోజు వన సరోవరంలో స్నానానికి వెళ్ళారు. బట్టలువిప్పి ఒడ్డున పెట్టి వెళ్ళారు. స్నాన సమయంలో శిక్షకు (చదువుకు) తానే రాజకుమారి కావాలనే ఆశ పుట్టింది.

చదువు హడావిడిగా బయటకు వచ్చి రాజకుమారి బట్టలు ధరించి రాజమహలుకు వచ్చింది. రాజకుమారి నీటిలో మునిగి చనిపోయిందని, ఆమె పిశాచిగా మారిందని, ఇప్పుడు ఎక్కడెక్కడో దాక్కుని ఉంటుంది. ఎవరైనా తెలిసినవారు కనబడితే వారిపై దాడిచేయడానికి కూడా వెనకాడదని కూడా చెప్పింది. ప్రజలు ఆమె మాటలు నమ్మారు. కుట్ర ఫలించింది. రాజకుమారి నగ్నంగా ఎక్కడికి వెళ్ళగలదు? మాన మర్యాదలను కాపాడుకోవడానికి ఆమె అప్పటినుండి అడవులలో దారితప్పి తిరుగుతూ, ఏదో విధంగా ఎక్కడో ఒకచోట రహస్యంగా దాక్కుని కాలయాపన చేస్తోంది.

విద్యను అమృతవర్షిణి అన్నారు. చదువును(శిక్షను) అన్నపూర్ణ అన్నారు. పాఠశాలలు, కళాశాలలో చదువు చెబుతారు. డబ్బు అధికంగా సంపాదించగలిగే సామర్థ్యాన్ని పెంచడమే దాని ముఖ్యమైన ప్రాధాన్యత. విద్య ఉద్దేశ్యం, ప్రతిఫలం భిన్నమైనది. అది వ్యక్తిత్వాన్ని ఉదయింపజేస్తుంది. ప్రతిభను తట్టిలేపుతుంది. దృష్టికోణాన్ని ఉన్నతంగా తయారుచేస్తుంది. అంతరంగాన్ని ఆత్మీయంగా, ఔదార్యంగా తయారుచేస్తుంది. విద్య– సంజీవని విద్య గొప్పదనాన్ని ప్రజలు మరిచిపోవడం నిజంగా దౌర్భాగ్యమనే చెప్పాలి. అది అనవసరంగా



భావించి ఉపేక్షించారు. తిరస్కరించారు. ఈ సుందరమైన సంసారం దీనంగా, హీనంగా తయారుకావడానికి, నేరప్రవృత్తి పెరగడానికి ఇదే మూలకారణం. దాని పరిణామం తప్పలేదు. అది విశ్వవినాశక రూపంలో ముందుకు వచ్చింది కూడా.

**మహాపరివర్తన ఎప్పుడు ప్రారంభమైనా దాని స్వరూపం ఒక్కటే. విద్యను సజీవంగా జాగృతం చేయడం.** దాని ప్రచార ప్రయత్నాలు ఎంత ప్రచండంగా జరగాలి అంటే దీర్ఘకాలంగా ఆవరించియున్న అంధకార హాహాకారాలు తొలగిపోయి నూతన వెలుగులు విరజిమ్మాలి. అది ప్రతి వస్తువు యదార్థ రూపాన్ని చూపించి ఏది ఎవరికి ఏవిధంగా ఉపయోగపడుతుందో నేర్పుతుంది.

ప్రాచీనకాలంలో అక్షరాస్యత, భాష మరియు లిపియొక్క మహత్యాన్ని అందరూ గుర్తించేవారు. దానిని పురోహితులు, యజమానులు కలిసిమెలిసి ప్రతిచోటా మనోహరంగా ప్రచారం చేసేవారు. పురోహితుల జీవనయాపన కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చే దాన– దక్షిణలు మిత వ్యయంతో జీవించే బ్రాహ్మణులకు సరిపోయేవి. అంతకుమించి దానాన్ని స్వీకరించేవారు కాదు. అక్షరాస్యత కోసం ప్రత్యేక ప్రణాళికలు, వ్యవస్థల అవసరం ఉండేది కాదు.

సంజీవనీ విద్య బాధ్యతను ఋషి వర్గానికి చెందిన మనీషీలు తమ భుజస్కంధాలపై ఎత్తుకునేవారు. అర్హత గలవారిని ఆశ్రమాలకు, గురుకులాలకు, అరణ్యాలలోకి పిలిచేవారు. తగిన వాతావరణంలో తగిన అభ్యుదయానికి సముచిత ప్రణాళికలు నడిపేవారు.

బాలల అక్షరాస్యతా శిక్షణ కోసం గ్రామ గ్రామాలలో చిన్నా-పెద్దా దేవాలయాలు నిర్మించేవారు. తగిన స్థాయిగల విద్యార్థుల కోసం దేవాలయ శ్రద్ధాపూర్వక వాతావరణంలో చదువు పూర్తయ్యేది. అప్పుడు చదువుకు-సంపాదనకు ఎటువంటి సంబంధమూ ఉండేది కాదు. చదువు జ్ఞానాన్ని పెంచుకోవడం కోసమే ఉండేది. సంపాదనకు వ్యవసాయం, పశుపోషణ, కుటీర పరిశ్రమలు, క్రయ విక్రయాల లాంటి నైపుణ్యం పనికివచ్చేది. శిల్ప కళలు లాంటి క్రియాకలాపాలు కూడా వీటి క్రిందకే వచ్చేవి. అందువలననే చదువుకు సంబంధించిన సామాన్య ప్రయత్నం యవ్వనం వచ్చేసరికి పూర్తయ్యేది. పొట్టనింపుకునే సంపాదన కోసం యువకులు తమ యోగ్యతలు, అవసరాలకు అనుగుణంగా పనులును-వ్యాపారాలను ఎన్నుకునేవారు.

విద్యా, ప్రజ్ఞా ప్రతిభల యుగం ఈ రోజులలోనే తుఫాను వేగంతో వస్తోంది. ప్రతి మస్తిష్కంలో నూతన పద్ధతిలో నూతన క్రియా కలాపాలను ఉత్పన్నం చేయడమే దాని లక్ష్యంగా నిర్ధారించబడింది. ఆచరణలో ఉన్న నమ్మకాలు, విశ్వాసాలు ఎంత పురాతనమైనవైనా, ఎంత వాడుకలో ఉన్నా వాటిని కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేస్తుంది. దాని ప్రభావంతో దూరదర్శీ వివేకశీలత వర్షిస్తుందంటే సర్వత్రా మంచినే స్వాగతిస్తారు. వివేకమూ-ఔచిత్యమూ ఈ రెండే నవయుగాన్ని స్థాపిస్తాయి. సమయము యక్క నేటి అవసరము కొత్త విధంగా వాటిని ప్రతిపాదించినా అందరూ వాటిని స్వీకరిస్తారు, అంగీకరిస్తారు.

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 11

# నేటి సమస్యలు - రేపటి సమాధానాలు

మూల్యము : 4/-

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన,**
**గాయత్రీ తపోభూమి,** మథుర

ప్రకాశకులు మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)

2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)

3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)

4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)

5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)

6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)

7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)

8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)

9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)

10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)

11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)

12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)

13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)

14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్ధసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్ధ్ సాధనా)

15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)

16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)

17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)

18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)

19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)

20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)